# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 295 | హైదరాబాద్ | శుక్రవారం | 11-04-2025 | పేజీలు: 08


## విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..

ఉమ్మడి కర్నూలు జిల్లా
వైసీపీ నేతలతో
వైఎస్ జగన్ సమావేశం..
విలువలు, విశ్వసనీయతే
మన పార్టీ సిద్ధాంతం..
ఈ సిద్ధాంతాన్ని
నేను గట్టిగా నమ్ముతాను..
కేవలం ఇచ్చిన మాటకోసం..
ఎందాకైనా వెళ్లాం..
ఆ ప్రస్థానంలో
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
ఆవిర్భవించింది..



02

## ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది..
# నా బ్రాండ్ ఇదే..

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు

ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా

ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే..





**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

భారతదేశం ఇప్పుడు ప్రపంచదేశాలతో పోటీ పడుతోందంటే అందుకు ఆనాడు నెహ్రూ చూపిన దార్శనికతే కారణమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉందని చెప్పారు. అనంతరం భారతదేశ విద్యావ్యవస్థ గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప

మిగతా 2వ పేజీలో

## వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను
# అదుకోవాలి..

రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా

రైతులను అదుకోవాలని హరీశ్‌రావు డిమాండ్

నష్ట పోయిన రైతులకు

20 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి



**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

అకాల వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.. ఈసిద్దిపేట నియోజకవర్గంలో బుధవారం రాత్రి కురిసిన వడగండ్ల వాన అన్నదాతలకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, మామిడి పంటలపై అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు.. నష్ట పోయిన పంటలకు 20 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని

మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువైంది

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతిపై మండిపడ్డ రాకేశ్ రెడ్డి

మరోవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్



02

## బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా
# గుట్టు రట్టు...

మాదాపూర్
ఎస్ఓటీ బృందం
బెట్టింగ్
నిర్వహిస్తున్న
ఇంటిపై దాడి
6 ఎకౌంట్స్ సీజ్
2.55 లక్షలు ఫ్రీజ్



02

## కాంగ్రెస్ అంటే కమీషన్లు
# దండుకోవడం

కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం

బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు

నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ
పథకం కింద ఫ్లై ఓవర్లు,
అండర్ పాస్ బ్రిడ్జీలు

16 నెలల
కాంగ్రెస్ పాలనలో
నత్తనడకన
సాగుతున్న
పనులు



02

## గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే
# రాహుల్ లక్ష్యం

గ్రామీణ స్థాయి నుంచి
బూత్ కమిటీల వరకు
పార్టీ బలోపేతానికి
రాహుల్ ప్రాధాన్యం
కుల గణన సర్వేకు
కాంగ్రెస్
మద్దతు - సమాన
వనరుల పంపిణీ
లక్ష్యంగా నిర్ణయం
జిల్లా అధ్యక్షులు
విధాన నిర్ణయాల్లో
కీలకపాత్రలో ఉండాలని
ఏఐసీసీ నిర్ణయం





02

## హరీశ్‌రావుది వన్‌సైడ్ లవ్.. ఆయనకు ప్రేమ లేదు

కేసీఆర్‌కు హరీశ్ రావు మీద ప్రేమ లేదు

కానీ హరీశ్ రావుకు కేసీఆర్‌పై ప్రేమ ఉంది..

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు

మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు

తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది



02

## ఎయిర్‌పోర్టులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్


- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్
- ఏడాదిన్నర క్రితం దుబాయ్ వెళ్లిపోయిన షకీల్
- తల్లి అంత్యక్రియల కోసం వచ్చి పోలీసులకు చిక్కిన షకీల్



02

## తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటివి కాంగ్రెస్ ప్రభుత్వాలు

- తెలంగాణలో ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి సీఎం
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సెటైర్



02

# కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**



ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు.

"నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు

16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు

ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదు

ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదు

శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి

శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి

పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు

నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు

కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ?

హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా!

అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..

- **ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ నేతలతో వైఎస్ జగన్ సమావేశం..**
- **విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..**
- **ఈ సిద్ధాంతాన్ని నేను గట్టిగా నమ్ముతాను..**
- **కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం..**
- **ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది..**

**కర్నూలు ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం.. ఈ సిద్ధాంతాన్ని నేను గట్టిగా నమ్ముతాను అన్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఉమ్మడి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు జగన్.. ఈ సమావేశానికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇవాళ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో చూస్తున్నాం. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం.. ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదిగింది. ఆరోజు నుంచి నాతోనే మీరంతా అడుగులు వేశారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ నాతోనే ఉన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం. విలువలకు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.. ఈ రెండు పదాలే పార్టీని నడిపించాయి. గట్టిగా ఈ సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. నాలో ఈరెండింటిని చూసి నాతోపాటుగా అడుగులో అడుగు వేశారని గుర్తుచేసుకున్నారు..

**రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం..**

ఇవాళ్టికి కూడా పార్టీకి చెందిన ఏ నాయకుడైనా గర్వంగా కాలర్ ఎగరవేసుకుని ప్రజల వద్దకు వెళ్లగలడు అన్నారు వైఎస్ జగన్.. ప్రతి కుటుంబాన్ని చిరునవ్వుతో పలకరించి ఆశీస్సులు తీసుకునే కెపాసిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఉందన్న ఆయన.. మనం రాకముందు రాజకీయాలు ఒకలా ఉండేవి. మనం వచ్చిన తర్వాత రాజకీయాలకున్న అర్థాన్ని మార్చాం. ఇచ్చిన మాటకు ఎవరైనా కట్టుబడి ఉండాలని చెప్పాం.. రాజకీయ అవసరాలకోసం గతంలో ఇష్టం వచ్చినట్టు మేనిఫెస్టో ఇచ్చేవారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. మనం వచ్చాక, మేనిఫెస్టోను ఒక పవిత్రమైన గ్రంథం మాదిరిగా భావించాం. ప్రతి అంశాన్నీ నెరవేర్చాలని తపన, తాపత్రయం పడ్డాం. కోవిడ్ ఉన్నా సరే అన్ని హామీలను నెరవేర్చాం. సంక్షోభం ఉన్నా, ఏరోజూ సాకులు వెతుక్కోలేదు. 99 శాతం పైచిలుకు హామీలను నెరవేర్చాం. గడపగడపకూ ప్రతి ఇంటికీ వెళ్లాం. ఇన్ని చేసినా మనం ఓటమి చెందామని ఆవేదన వ్యక్తం చేశారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. దీనివల్ల పదిశాతం ప్రజలు చంద్రబాబును నమ్మారు. జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబు కూడా చేస్తాడని నమ్మారు. జగన్ కన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు అన్న మాటలను నమ్మారు.. చంద్రబాబు మారాడేమోనని ప్రజలు నమ్మారు. అందుకే 50 శాతం నుంచి 40 శాతానికి ఓటు షేరు తగ్గిందని వివరించారు..

చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టాడు. చంద్రబాబు నాయుడు హామీలు నెరవేరుస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. మాట ఇచ్చాను కాని, ఇప్పుడు భయం వేస్తుందని చంద్రబాబు ఇప్పుడు అంటున్నాడు అని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు. ప్రతిరోజూ అబద్ధాలు చెప్తున్నాడు. జగన్ ఉన్నప్పుడు నాలుగువేళ్లూ నోట్లోకి వెళ్లాయని ప్రజలు అనుకున్నారు. ఇప్పుడు ఉన్న ప్లేటును చంద్రబాబు లాగేశాడని అంటున్నారని వ్యాఖ్యానించారు.. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో పూర్తి తిరోగమనం. ఆరోగ్యశ్రీకి 3500 కోట్లు బకాయి పెట్టారు. వైద్యం చేయలేమని ఆస్పత్రులు చెప్తున్నాయి. ఏ రైతుకూ గిట్టుబాటు ధర రావడంలేదు. రైతులకు పెట్టుబడి సహాయం అందడంలేదు. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన అందడంలేదు. పరిపాలనలో పారదర్శకత పూర్తిగా పక్కకు పోయిందని విమర్శించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్..

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇవాళ ఆయన్ను అరెస్టు చేశారు. షకీల్‌పై పలు కేసుల్లో అరెస్టు వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా 2023లో ప్రజా భవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసు ఉంది. ఈ ప్రమాదానికి కారణమైన తన కుమారుడు రహేల్‌ను తప్పించారని షకీల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన తర్వాత రహేల్ దుబాయ్‌కి పారిపోవడానికి షకీల్ సహకరించారని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో షకీల్‌ను ఏ3 నిందితుడిగా చేర్చారు.

ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ పరారీలో ఉన్నారని గతంలో హైదరాబాద్ పోలీసులు ప్రకటించారు. ఏడాదిన్నర కాలంగా షకీల్ రాష్ట్రం విడిచి దుబాయ్‌లోనే నివసిస్తున్నారు. తాజాగా, ఆయన తల్లి మరణించడంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్ ఇవాళ ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన రాకపై సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ రాగానే అరెస్టు చేశారు. అయితే మానవతా దృక్పథంతో తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పోలీసులు షకీల్‌కు అనుమతి ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు ఆయనను బోధన్‌కు తీసుకువెళ్తున్నట్లు సమాచారం.

**కేసు వివరాలు ఇవే..**

డిసెంబర్ 23, 2023న తెల్లవారుజామున షకీల్ కుమార్ రహేల్ అతి వేగంగా కారు నడుపుతూ ప్రజాభవన్ ఎదుట ఉన్న బారికేడ్లను ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఈ ఘటనలో బారికేడ్లు ధ్వంసం కాగా.. కారు ముందు భాగం కూడా తీవ్రంగా దెబ్బతింది. ప్రమాదం తర్వాత రహేల్ అక్కడి నుంచి పారిపోయాడు. పంజాగుట్ట పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా రహేల్ కారు నడుపుతున్నట్లు గుర్తించారు.

# ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ ఇదే

**మొదటిపేజి తరువాయి**

వర్సిటీలన్నీ కూడా నెహ్రూ స్థాపించినవేనన్నారు.

"యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనది. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయి. నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి" అని వ్యాఖ్యానించారు.

"ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానంసంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ ను గుర్తుంచుకుంటారు. అలాగే ఇవాళ నేను క్రియేట్ చేసిన నా బ్రాండ్ "యంగ్ ఇండియా". మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నాం. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం" అని తెలిపారు.

"ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నాం. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉంది. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

"ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీస్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సైనిక్ స్కూల్ కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలి. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలి. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలి. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని వ్యాఖ్యానించారు.



# కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువైంది..

**డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతిపై మండిపడ్డ రాకేశ్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**



డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతి జరిగిందని ఆధారాలను సైతం సేకరించి అభ్యర్థులు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. రిజర్వేషన్ క్యాటగిరీల్లో మొదట 33 మందిని భర్తీ చేసినప్పుడు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన అనేక మంది అభ్యర్థులను కాదని ఎటువంటి ప్రతిభ చూపకుండా దొంగ సర్టిఫికెట్లు పెట్టినటువంటి వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా మూడు సార్లు సర్టిఫికెట్లు పరిశీలించి కూడా ఇప్పటికీ ఆ నివేదికను ప్రభుత్వం బయట పెట్టడం లేదని విమర్శించారు.

ఓపెన్ క్యాటగిరీలో ఉన్న 63 మందిని ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రతి రోజు అభ్యర్థులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణాలు చేస్తున్నా కనీసం సమాధానం చెప్పేటోడే లేడని ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. ఒకవైపు గ్రూప్ 1 ఫలితాల్లో గోల్ మాల్ మరోవైపు డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అవినీతి.. ఏంది ఈ ఘోరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల దగ్గర 20 పర్సంటేజ్, పెన్షనర్ల దగ్గర పర్సంటేజ్, పర్మిషన్ కి పెమెంట్స్, పథకాల వర్తింపు కోసం పైసలు, ఉద్యోగాల భర్తీలో డబ్బులు చేతులు మారడం... ఇలా కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని మరోసారి రుజువు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాలని అన్నారు. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల్ని తక్షణమే భర్తీ చేయాలని.. స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే రాహుల్ లక్ష్యం

- **గ్రామీణ స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతానికి రాహుల్ ప్రాధాన్యం**
- **కుల గణన సర్వేకు కాంగ్రెస్ మద్దతు – సమాన వనరుల పంపిణీ లక్ష్యంగా నిర్ణయం**
- **జిల్లా అధ్యక్షులు విధాన నిర్ణయాల్లో కీలకపాత్రలో ఉండాలని ఏఐసీసీ నిర్ణయం**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల సమక్షంలో రాహుల్ గాంధీ పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అట్టడుగు వర్గాలు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సంకల్పించారని తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో బుధవారం జరిగిన ఏఐసీసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ తెలంగాణ కుల గణన అంశాన్ని ప్రస్తావించడాన్ని హర్షించారు. దేశంలోని సంపదను అందరితో సమంగా పంచుకోవాలన్నదే కాంగ్రెస్ సిద్ధాంతమని చెప్పారు. దండి సత్యాగ్రహం స్ఫూర్తితో కాంగ్రెస్ ముందుకు సాగుతోందని, సబర్మతి ఒడ్డునుంచి మరోసారి న్యాయ్ పథ్ ద్వారా దేశానికి నూతన సందేశం ఇచ్చేందుకు ఈ ప్లీనరీ సమావేశం ఉపయోగపడిందన్నారు.

కుల గణన సర్వే లాంటి చర్యల ద్వారా వనరులు, అవకాశాలను అందరికీ అందించాలన్న సంకల్పాన్ని కాంగ్రెస్ చూపించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభం నుంచి పార్టీ నిర్మాణంపై స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని, గ్రామ స్థాయి బూత్ కమిటీల నుండి జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకత్వం వరకు సమగ్రంగా పునర్నిర్మాణం జరగాలని నిర్ణయించినట్టు తెలిపారు. జిల్లా అధ్యక్షులే తమ పరిధిలో జరిగే ప్రతి కార్యాచరణకు నాయకత్వం వహించాలని, త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేయబోతున్నామని భట్టి స్పష్టం చేశారు.

# బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు...

- **మాదాపూర్ ఎస్ఓటీ బృందం బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి**
- **6 ఎకౌంట్స్ సీజ్**
- **2.55 లక్షలు ఫ్రీజ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**



క్రికెట్ బెట్టింగ్ పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా బీహెచ్ఈఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తోంది ఓ ముఠా. వాట్సప్ కాల్స్ ఆధారంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ బృందం బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసింది. పఠాన్ చెరువుకు చెందిన చిరంజీవి, కృష్ణను రెడ్ హ్యాండెడ్ గా ఎస్ఓటీ టీం పట్టుకుంది. ఆర్గనైజర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 6 ఎకౌంట్స్ సీజ్ చేసి అందులో ఉన్న 2.55 లక్షలు ఫ్రీజ్ చేశారు అధికారులు. కేటుగాళ్లు ఇతర రాష్ట్రాలలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దానికి మధ్యవర్తి వహిస్తూ హైదరాబాద్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు ముఠా సభ్యులు. వాట్సాప్ కాల్స్ చేసి సమాచారం ఇస్తోంది ముఠా. ఎకౌంట్స్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తే పట్టుబడుతామని.. నేరుగా క్యాష్ కలెక్ట్ చేస్తున్నారు నిర్వాహకులు. గెలిస్తే నేరుగా క్యాష్ తీసుకొని బెట్టింగ్ ముఠా వారికి అందజేస్తోంది. బెట్టింగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తోంది ఎస్ఓటీ టీమ్. బెట్టింగ్ లో ముఖ్యమైన వ్యక్తులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# హరీశ్‌రావుది వన్‌సైడ్ లవ్.. ఆయనకు ప్రేమ లేదు

- **కేసీఆర్‌కు హరీశ్ రావు మీద ప్రేమ లేదు**
- **కానీ హరీశ్ రావుకు కేసీఆర్‌పై ప్రేమ ఉంది..**
- **ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు**
- **మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు**
- **తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. "మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టిండు.. తెలంగాణలో మీకుటుంబమే నిలబడింది.. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ పరిస్థితి ఏంటో ఆయనకే తెలియదు.. మామకు వారసుడు అని పగటి కలలు కంటుండు.. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ సందర్భంగా నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన పోస్టర్లలో హరీష్ రావు ఫోటో లేదు.. 2009 లోనే హరీష్‌రావు కన్న కల చెదిరిపోయింది..

బామ్మర్ది కేటిఆర్ వచ్చాక హరీష్ రావు పరిస్థితి పార్టీలో అగమ్యగోచరంగా తయారైంది.. రాష్ట్రంలో బూతు పితమహులు కేసీఆర్.. కళ్ళు ఉండి చూడలేని, చెవులు ఉండి కూడా వినలేని కబోది హరీష్ రావు.. కాంగ్రెస్ లో బీసీ పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నాడు.. బీఆర్ఎస్ లో బీసీని ప్రెసిడెంట్ గా గాని కనీసం వర్కింగ్ పోస్ట్ అయినా ఇవ్వగలరా? బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సందర్భంగానైనా బీసీని పార్టీ అధ్యక్షుడుని చేయాలి అని" సవాల్ విసిరారు.



# హెచ్‌సీయూకు సెంట్రల్ ఎంపవర్ కమిటీ

## నేడు కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు హెచ్‌సీయూకు పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పూర్తి వివరాలను సుప్రీంకోర్టుకు అందజేయనుంది. టీజీఐఐసీ ఈ భూముల చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరు నేడు,రేపు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయనున్నారు.

# తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటివి కాంగ్రెస్ ప్రభుత్వాలు

- **తెలంగాణలో ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి సీఎం**
- **బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సెటైర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**



దేశవ్యాప్తంగా తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లలో కాంగ్రెస్ అధికారంలో ఉందని.. ఆ మూడు రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగే ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. నిజాం పాలనలో రజాకార్లను తరిమికొట్టినట్లు దేశం నుంచి కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని ఆయన చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం అసాధ్యమని, ఆ పార్టీ నుంచి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని అన్నారు. రేవంత్ రెడ్డిలో అసహనం, అభద్రత కనిపిస్తోందని, ఆ ఆందోళనతోనే రాహుల్ గాంధీ మెప్పు కోసం బీజేపీపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులను అదుకోవాలి..

**మొదటిపేజి తరువాయి**



ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో హరీశ్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి, పంట నష్టం అంచనా వేసి, నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని సూచించారు. ఆందోళనలో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని అధైర్య పడొద్దని, ఆందోళన చెందొద్దని అన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో విషాదం

**బిడ్డకు ఉరేసి తల్లి ఆత్మహత్య.**



**పెద్దపల్లి,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి పట్టణంలో బుధవారం రాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది.బిడ్డకు ఉరివేసి తాను ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది.పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న జూలపల్లి కి చెందిన లోక వేణుగోపాల్ రెడ్డి ఎల్ఐసి లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు.రామడుగు మండలానికి చెందిన సాహితీ రెడ్డితో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ఒక కూతురు రితన్య రెడ్డి (3) ఉంది. బుధవారం రాత్రి కూతురు కి ఉరివేసి,తల్లి సాహితి కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఆత్మహత్యకు గల కారణాలు,పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# లిబర్టీ చిల్డ్రన్స్ హోమ్ లో చిన్నారుల మధ్య ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు.

**ఏలూరు,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** చింతలపూడి మండల పరిధిలోని బట్టువారిగూడెం లో ఉన్న లిబర్టీ చిల్డ్రన్స్ హోమ్ లో చిన్నారుల మధ్య ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు ఉన్నవారని,ఎల్లపుడు ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి తపన కలిగివున్నారని తెలియజేసారు. అనంతరం స్థానిక పట్టణ మరియు మండల కూటమి నాయకులతో కలసి భోజనాలు ఏర్పాటు చేసి వడ్డించారు.



# వృత్తినిష్ఠకు గౌరవం

**ఉగాది పురస్కారానికి ఎమ్మెస్సార్ ప్రసాద్ ఎంపిక.**



**విశాఖపట్నం,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్)ప్రతి సంవత్సరం ప్రఖ్యాతి గాంచిన "ఉగాది పురస్కారాలను"విభిన్న విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు ప్రదానం చేస్తోంది.2024-25 సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాబితాను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు.ఈ ఏడాది ఈ గౌరవానికి అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించగా,వారిలో వి డిజిటల్ న్యూస్ బ్యూరో ఇన్‌చార్జ్,సీనియర్ జర్నలిస్టు ఎమ్మెస్సార్ ప్రసాద్ ఉన్నారు. ఈనెల 12వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన న్యాయ నిపుణులు,భారత సుప్రీంకోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ గారు చేతుల మీదుగా అవార్డును స్వీకరించనున్నారు.ఎమ్మెస్సార్ ప్రసాద్ నగరంలో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రూప్ (నగరంలో నేడు) ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడమే కాదు,వ్యక్తిగత అవసరాలకు అండగా నిలవడం, వారికి సకాలంలో సహాయం అందించడం వంటి విలువైన చర్యలతో ఎప్పుడూ ముందుండే వ్యక్తి. ఇలాంటి వృత్తినిష్ఠ,సేవా తత్వాన్ని గుర్తించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఈ అవార్డును ప్రకటించడంపై జర్నలిస్టు వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవార్డు ఆయన జర్నలిస్ట్ ప్రయాణంలో మరో మెట్టుగా నిలిచింది.జర్నలిస్టుగా మాత్రమే కాక, మానవతావాదిగా వెలుగొందుతున్న ఎమ్మెస్సార్ ప్రసాద్‌కు మరెన్నో అవార్డులు రావాలని వృత్తి సహచరులు ఆకాంక్షిస్తున్నారు.

# ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సమగ్ర శిక్ష కార్యక్రమం

**గట్టు,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (విన్నింగ్ ప్రోగ్రాం) సమగ్ర శిక్ష కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.ఆర్ట్ క్రాఫ్ట్ కుట్లు ఉల్లికలు డిజైన్స్ పిల్లలకు చూపించారు.ఈ ట్వినింగ్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం మండలంలోని ప్రతి గ్రామంలో స్కూల్ వాతావరణం మౌలిక వసతులు పిల్లలు ఎవరు కూడా బడి మానకుండా 18 సంవత్సరాల వరకు పాఠశాల మరియు కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ యొక్క ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు లేని ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠశాలల్లో చేరాలని విద్యార్థులకు సూచించారు.ఇందువాసి పాఠశాలలోని అన్ని వసతులు, ప్రతి తరగతికి తరగతి గదిలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఇందువాసి పాఠశాల ఉపాధ్యాయ బృందం,అంతంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మందుబాబులకు షాక్

**ఈ నెల12న వైన్ షాపులు బంద్**

**హైదరాబాద్,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లో మందుబాబులకు షాక్ తగిలింది. ఈ నెల 12న మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, అలాగే సికింద్రాబాద్ జంట నగరాలలో వైన్స్ షాపులు బంద్ కానున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.



# భవిత బాటకు భావం చెప్పేవి కలలే

- వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్
- ప్రభుత్వ పరము గా ప్రోత్సాహము
- జిల్లా కళాకారులకు సత్కారం



**దాబా గార్డెన్స్,ఏప్రిల్ 10( ప్రజాక్షేత్రం):** భవితబాటకు కళలు భాష్యం చెబుతాయని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.గురువారం ఉదయం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభావంతుల ప్రోత్సాహ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించటంతో పాటు జన జాగృతికి కళలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. విశాఖ జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతోమంది కళాకారులు ఉన్నారని ఎన్నో సందర్భాల్లో వుడా వి.ఎం.ఆర్.డి.ఏ వీరిని ప్రోత్సహించిందన్నారు ప్రభుత్వ పరముగా కళా కారులు కి తగిన సహకారం అందిస్తామన్నారు.కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీ ను బాబు మాట్లాడుతూ విశాఖలో ఉన్న ప్రతిభావంతులను జిల్లా యంత్రాంగం మరింతగా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. గతంలో వలే స్థానిక ఉత్సవాల్లో ప్రాంతీయ కళా ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులకి,జర్నలిస్ట్ లకు ఎప్పుడు తన పరిధి మేరకు సహకారం అందిస్తా మన్నారు.సంస్థ ప్రధాన సలహాదారులు,అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వుడా ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలకు ఒక కమిటీ ఉండేదని ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభకు అవకాశాలు ఇచ్చేవారన్నారు. రాష్ట్రస్థాయి కళారత్న పురస్కారాలు వలె ప్రాంతీయ ప్రతిభను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం ప్రతిభా పురస్కారాలను అందించి ప్రోత్సహిస్తే మంచిదన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు యాద కుమార్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి,ప్రజాపిత బ్రహ్మకుమారీస్వరీయ విశ్వ విద్యాలయం ప్రతినిధి బి. కే. రామేశ్వరి,ఈ టీవీ పాడుతా తీయగా సంగీత కళాకారులు కీరవాణి ప్రసాద్,ధనుంజయ, తాళ్లపాక సందీప్,పక్కి అరుణ్ సాయి,కరెమ్ మమత తదితరులు పాల్గున్నారు.





# కంచర్ల అచ్యుతరావు కుటుంబానికి, జర్నలిస్టుల సంక్షేమ సభకు ప్రత్యేక ఆహ్వానం

**విశాఖపట్నం,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ,సేవా కార్యక్రమాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సినీ నిర్మాత,ఉపకారం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావుకు,ఆయన కుమారుడు సినీ హీరో ఉపేంద్ర బాబుకు మరో అరుదైన గౌరవం దక్కింది.ఈనెల 12వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రీయ కళాక్షేత్రం లో నిర్వహించనున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అవార్డు ల ప్రధానోత్సవ కార్యక్రమానికి కంచర్ల అచ్యుత్ రావును గౌరవ అతిథిగా,ఉపేంద్ర బాబును ఆత్మీయ అతిథిలు గా ఆహ్వానం మేరకు హాజరుకానున్నారు. ఇది కంచర్ల కుటుంబానికి కొత్త విషయం కాకపోయినప్పటికీ, జర్నలిస్టుల పట్ల వారి ప్రేమ, అభిమానం,నిస్వార్థ సేవల పట్ల పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన ముగ్గురు నిపుణ జర్నలిస్టులు అవార్డులు అందుకోనున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవాన్ని కలిగిన వీరు, తమ ప్రతిభతో విశాఖ జిల్లా ఖ్యాతిని మరింత పెంచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కంచర్ల అచ్యుతరావు,ఉపేంద్ర బాబు,వారి కుటుంబానికి జర్నలిస్టు సంఘాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంఘటనను జర్నలిస్టు సంఘాలు మాత్రమే కాదు, మీడియా రంగం మొత్తము ఒక మలుపు రాని కలికిత రాయిగా భావిస్తోంది.సేవా ధర్మానికి నిలువెత్తు మూర్తులైన ఈ కుటుంబానికి సమాజం తరపున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖపట్నం చెందిన ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ గంట్ల శ్రీనుబాబు,వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్,సాక్షి దినపత్రిక రిపోర్టర్ రమణ,ఆంధ్ర వాయిస్ రిపోర్టర్ శ్రీలత ఉండడం గమనార్హం. వీరందరికీ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సద్దనోని పల్లి గ్రామ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం

- కిశోర బాలికలకు గర్భిని స్త్రీలకు రక్తహీనత పై అవగాహన.
- పరిసరాల పరిశుభ్రత పై అవగాహన.
- పిల్లలకు తల్లిపాలు అమృతం.

**జోగులాంబ గద్వాల జిల్లా,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండల పరిధిలోని సద్దనోనిపల్లి గ్రామంలో 1వ/ 2వ అంగన్వాడి కేంద్రాలలో నేడు గర్భని స్త్రీలకు కిషోర్ బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పిస్తూ.. రోజువారి ఆహార పదార్థాలు గుడ్లు పండ్లు ఆపిల్స్ మాంసం వంటివి తీసుకోవాలి అన్నారు. ఆడపడుచుకి 11 పాయింట్లు రక్తం ఉంటేనే మనం శక్తితో అన్ని పనులు చేసుకోగలము అన్నారు.తదుపరి ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒకరు మన చుట్టూ పక్కల పరిసరాలు పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత అనేది పాటించాలి,మనము ప్రతి పని చేసే ముందు చాలా జాగ్రత్తగా చేతులు కాలు సబ్బు తో కడుక్కోవాలి రోజువారి స్నానం చేసుకోవాలి వీటి అన్నింటిపై పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యమే మహాభాగ్యం... ఈ మహాభాగ్యం... ప్రతి ఒకరు పాటిస్తే ప్రపంచమేబాగుంటుంది అన్నారు. ఆనాడు వైద్య నిపుణులు,చెప్పిన మాట అన్నారు. అలాగే బాలింతలు శిష్యులకు తల్లిపాలు అమృతం తల్లి పాలకు మించిన మరి ఒకటి ఉండదు, కాబట్టి ప్రతి బాలింతలు పిల్లలకు తల్లిపాలు పట్టించడం మీ...బాధ్యత అని సహా వివరంగా చెప్పారు.ఇక్కడ ఇంకో విషయం గర్భిణీ స్త్రీలు మంచి ఆహార పదార్థాలు తీసుకోవాలి రక్తహీనత పెరగాలంటే పండ్లు గుడ్లు ఆకుకూరలు బాగా ఆహారం సేకరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# నంగునూర్ మండలం కాంగ్రెస్ జై బాపు భీమ్, జై సంవిధన్ పాదయాత్రలు

**నంగునూర్ ఏప్రిల్ 10( ప్రజాక్షేత్రం):** గురువారం ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్ గార్ల పర్యవేక్షణ లో ఖాతా, ఘనపూర్, సిద్దన్నపేట గ్రామలలో పాదయాత్ర కొనసాగాయని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. బీజేపీ ప్రభుత్వం నుండి బడుగు బలహీన వర్గాల ఆత్మలాంటి భారత రాజ్యాంగం కాపాడుకోడానికి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తో కలిసి రావాలని లేకుంటే రాజ్యాంగం రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో,బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, గాండ్ల రమేష్,బాగు శ్రీకాంత్ యాదవ్,కరెడ్ల వెంకట్ రెడ్డి, మల్లేశం, రాగుల మైసయ్య,వెంకటేష్,బండారి రాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, రజినీకాంత్, ఘనపూర్ భాను,పాల్గొన్నారు.



# విశాఖపట్నంలో ఆటోస్ ఎగ్జిబిషన్ ను నిర్వహించిన అతుల్ ఆటోస్

**విశాఖపట్నం,ఏప్రిల్ 10( ప్రజాక్షేత్రం ):** ఆటోమొబైల్ రంగంలో అగ్రశ్రేణి సంస్థగా పేరుపొందిన " అతుల్ ఆటోస్" లిమిటెడ్ విశాఖపట్నంలో ఆటోస్ ఎగ్జిబిషన్ నిర్వహించింది.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో అతుల్ ఆటోస్ ప్రతినిధులు పలు విషయాలను పంచుకున్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆటోల ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని సమస్త ప్రతినిధులు ప్రారంభంచారు.అనంతరం మీడియాతో రాంకోర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కెవిఎస్ ప్రకాశరావు మాట్లాడుతూ అతుల్ ఆటోస్ ప్రవేశపెట్టిన కొత్త తరహా ఆటోలో వినూత్నమైన ప్రత్యేకతలు కలిగి ఉన్నాయన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనోపాధిని పొందే వారిని ప్రత్యేకంగా ఆటో డ్రైవర్ ఆటోలు ఎక్కువ మైలేజీ వచ్చే విధంగా పర్యావరణాన్ని కాపాడుతూ పర్యావరణహితంగా ఈ ఆటోలు రూపొందించినట్లు తెలిపారు ఇంజన్ పరంగా మన్నికతో తయారైనట్టు వివరించారు.అనంతరం సౌత్ ఇండియా హెడ్ కే రామారావు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఆటోమొబైల్ రంగంలో సంచలనం కలిగే విధంగా ఏఐ టెక్నాలజీని తమ ఆటోలలో వినియోగించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నట్టు కూడా తెలిపారు దీనికి రాంకోర సంస్థ ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అతుల్ ఆటోస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దీపేంద్ర శర్మ మాట్లాడుతూ ఆడ మగ అనే తేడా లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు ఎవరైనా అతుల్ ఆటోస్ ద్వారా స్వయం జీవనోపాధి పొందడానికి ఉత్తమమైన ఆటో తమవని తెలిపారు.ఈ మూడు చక్రాల ఆటోలు నడపడం చాలా తేలికని వివరించారు.అతుల్ గ్రీన్ టెక్ డైరెక్టర్ ప్రతి కౌడియ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వెహికల్స్ లో డ్యూయల్ బ్యాటరీ తో స్వయం అభివృద్ధిగా తయారైన వాహనాలు తమవని తెలిపారు ఈ టెక్నాలజీతో దేశంలోనే మొట్టమొదటిసారిగా తయారైన ఆటోలు తమవి అని తెలిపారు.30 నుంచి 40 కిలోమీటర్ల రేంజ్ లో తమ సర్వీస్ సెంటర్లు నెలకొల్పినట్టు వివరించారు ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు చేరువయ్యేందుకు వినూత్న ప్రణాళికలతో ముందుకు వస్తున్నట్లు వివరించారు.ఈ ఆటో ఎగ్జిబిషన్లో రాంకోర్ ప్రతినిధులు అతుల్ ఆటోస్ ప్రతినిధులు ఆటో డ్రైవర్లు విశాఖ ప్రజలు ఈ ఎగ్జిబిషన్ కొచ్చి ఆసక్తిగా ఆటోలను తిలకించారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించండి

**మాజీ సర్పంచ్ ల సంఘం డిమాండ్**

**హైదరాబాద్,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులతో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాద య్యగౌడ్ మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు రాక సర్పంచ్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు.ఈ రోజు, రేపు అంటూ బిల్లుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకపోగా రేవంత్ ప్రభుత్వం మాజీ సర్పంచ్లపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పెండింగ్ బిల్లుల కోసం సీఎంతోపాటు మంత్రులు ,ఎమ్మెల్యేలను కలిసినా ఫలితం కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను విడుదల చేసేంత వరకు ప్రతీ రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లో సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య, కార్యదర్శి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**
- **ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను ఉద్దేశించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే**



**మునుగోడు,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నాంపల్లి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది.అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణను సంక్షేమంలో అగ్రగామిగా నిలబెట్టి ప్రతి గడపగడపకు తమ సొంత పార్టీగా విజయవంతంగా ముందుకు సాగడం అభినందనీయం. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల నుండి ప్రజలను మోసాల గురి చేస్తూ ఏ సంక్షేమ కార్యక్రమం పూర్తిగా అమలు చేయకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో వీటన్నింటిని క్రోడీకరించి కాంగ్రెస్ పార్టీపై సింహ గర్జన పూరించే విధంగా భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజలను స్వచ్ఛందంగా బహిరంగ సభకు తీసుకువచ్చే బాధ్యత కార్యకర్తలు తీసుకొని ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేయాలని వారికి సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని రానున్న రోజుల్లో అధికారం మళ్లీ మనదే అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకురాలు శ్రీమతి పాల్వాయి స్రవంతి,మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు పీఏసిఎస్ మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్,పోగుల వెంకటరెడ్డి, పుదరి సైదులు,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కదారి శ్రీశైలం, ఇట్టెం వెంకటరెడ్డి,గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదురు కట్ట లక్ష్మమ్మకు రూ.39వేలు సీఎం సహాయ నిధి చెక్కును వలిగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కనకల కిష్టయ్య అందజేశారు.ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల నాయకులు బత్తిని సహదేవ గౌడ్,కాసుల వెంకన్న, చిలగూరిసత్తిరెడ్డి,బత్తిని సత్యనారాయణ,మార్కెట్ డైరెక్టర్ రచమళ్ళ తిరుపతి,యూత్ మండల అధ్యక్షులు మైసొల్లప్రవీణ్, వెంకటేశం మల్లేశం,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కట్ట మైసమ్మ తల్లి పనులను పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిఎన్ రెడ్డి

**వలిగొండ,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ కట్ట మైసమ్మ తల్లి గుడి బొడ్రాయి పునర్మాణం పనులను ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిర్మాణం పనులను పరిశీలించారు.గుడి మరియు ఊరి అభివృద్ధి గురించి ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలు ఇకనుండి ఊరి అభివృద్ధి కోసం ముందు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారి నరసింహారెడ్డి,ఆవుల బిక్షపతి,పోలేపాక చెమ్మయ్య,పోలేపాక నరసింహ,చంద్రయ్య, ఎలిమినేటి సంతోష్,కనుక చారి,కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు.

**కొండాపూర్,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):**తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ పనులు కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులు వెంటనే స్వీకరించడానికి గురువారం సహాయ కేంద్రం తాసిల్దార్ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కులం, ఆదాయం,నివాసం,భూ సమస్యలు పిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక సహాయ కౌంటర్ ఏర్పాటు చేసి కార్యాలయానికి వచ్చిన వారి దరఖాస్తుల యొక్క వివరాలు తెలుసుకొని సంబంధిత సెక్షన్ కి నేరుగా పంపించడం వలన సమస్యలు అతి తొందరలో పరిష్కరించడానికి సులువుగా ఉంటుందన్నారు.సహాయ కేంద్రం వద్ద జూనియర్ అసిస్టెంట్లు జయశ్రీ,ధనరాజ్ ఉంటారని అన్నారు.



## పల్లేర్ల అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమం

**హాజరైన సూపర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**ఆత్మకూర్ (యం) మండలంలోని పల్లేర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు బాలింతలు ఈ ఆహారాన్ని తీసుకోవాలని, గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాధవి, అండాలు, మేఘాలత మరియు చిన్నారులు, తల్లులు, గర్భవతులు తదితరులు పాల్గోన్నారు.

## కొండాపూర్ మీసేవా కేంధ్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ అశోక్.




**కొండాపూర్,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):**మండల కేంద్రంలో గల మీ సేవా కేంద్రాన్ని గురువారం తాసిల్దార్ అశోక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తహశీల్ కార్యాలయానికి దరఖాస్తులను పంపేటప్పుడు రిజిస్టర్ తప్పకుండా నిర్వహించాలని అలాగే తాసిల్దార్ కార్యాలయానికి అప్‌లోడ్ చేస్తున్నప్పుడు ప్రతి పత్రాన్ని స్కాన్ చేయాలనీ వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసేటప్పుడు అవసరమైన పత్రాలను తీసుకురావడానికి దరఖాస్తుదారులు సౌలభ్యం కోసం బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా జనన,మరణ ధృవీకరణ పత్రాలు నమోదు చేయాలన్నారు.ఈ తనిఖీలలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారపాడు లో భారీ అగ్ని ప్రమాదం

**పరుపుల ఫ్యాక్టరీకి షార్ట్ సర్క్యూట్**

ఏలూరు జిల్లా,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):దెందులూరు మండల పరిధిలోని సోమ వర్పాడులో భారీ అగ్నిప్రమాదం జరిగింది.పరుపుల ప్యాక్టరి లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ ప్రమాదం జరిగింది, గురువారం మధ్యాహ్నం ప్రాంతంలో జరిగిన సమయం లో కార్మికులంతా భోజన విరామం లో ఉండటం తో పెద్ద ప్రమాదం తప్పింది.ప్రమాద సమాచారం తెలుసుకున్న ఏలూరు ఫైర్ సిబ్బంది సకాలం లో ఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపు లోకి తెచ్చారు.ఆస్తి నష్టం సుమారు రూ.4 నుండి 5 కోట్లు వరకు ఉండవచ్చని ఘటనా ప్రాంతం లో ఉన్న కొంత మంది అంచనా వేసుకుంటున్నారు



## వలిగొండ అంగన్వాడి లో పోషణ పక్వాడ కార్యక్రమం

**వలిగొండ,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ కేంద్రంలోని గర్భిణీలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోదా ధనమ్మ అన్నారు.పోషణ పక్వాడ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వచ్చే సమయాన్ని మొదటి వెయ్యి రోజులు అని అంటారు అని అన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు బిడ్డకు మురుపాలు పట్టించాలని అన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో అందించే పుష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు,జొన్నలు,కరివేపాకు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షాహిన్,తల్లులు, బాలింతలు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వర స్వామి సేవలో డీసీపీ పుణ్య దంపతులు.

**జనగామ జిల్లా ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ సతీసమేతంగా పాల్గొని, పంచామృతాలతో స్వామివారి లింగ అభిషేకం చేయడం జరిగింది. అనంతరం పూలు, పండ్లు నైవేద్యంగా సమర్పించడం జరిగింది. అయ్యగారు గంగు సాంబమూర్తి డీసీపీ రాజమహేంద్ర నాయక్ పుణ్య దంపతులకి ఆశీర్వచనం చేయగా, భక్తులు ప్రకాష్, ప్రభాకర్, రమా, రాణి, ప్రవీణ్, త్రయంబకేష్, చెల్లోజు నవీన్, శ్రీకాంత్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సమగ్ర శిక్ష కార్యక్రమం

**గట్టు,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (విన్నింగ్ ప్రోగ్రాం) సమగ్ర శిక్ష కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఇందువాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.ఆర్ట్ క్రాఫ్ట్ కుట్లు ఉల్లికలు డిజైన్స్ పిల్లలకు చూపించారు.ఈ ట్వినింగ్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం మండలంలోని ప్రతి గ్రామంలో స్కూల్ వాతావరణం మౌలిక వసతులు పిల్లలు ఎవరు కూడా బడి మానకుండా 18 సంవత్సరాల వరకు పాఠశాల మరియు కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ యొక్క ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు లేని ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు వివిధ పాఠశాలల్లో చేరాలని విద్యార్థులకు సూచించారు.ఇందువాసి పాఠశాలలోని అన్ని వసతులు, ప్రతి తరగతికి తరగతి గదిలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఇందువాసి పాఠశాల ఉపాధ్యాయ బృందం ,అంతంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పిడుగుపాటుకు విద్యార్థి సంతోష్ మృతి.

**కొండాపూర్,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):**పిడుగుపాటుకు కళాశాల విద్యార్థి మృతి చెందిన ఘటన కొండాపూర్ మండలంలో చోటుచేసుకుంది. కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన సంతోష్ (18) సంవత్సరాలు మరీ ఇద్దరు విద్యార్థులు కళాశాలకు వెళ్ళొస్తుండగా భారీ వర్షం పడడంతో చెట్టు కిందికి వెళ్లారు.దీంతో చెట్టుపై పిడుగు పడటంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరు వ్యక్తులు చికిత్స పొందుతున్నారు. సంతోష్ మృతి చెందడంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా బంజారా సేవ అధ్యక్షులు

**నాంపల్లి,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండలం పరిధిలోని రాందాస్ తండా గ్రామంలో వడిత్య రాజ్యానాయక్ అకాల మరణానికి చింతిస్తూ నల్లగొండ జిల్లా బంజారా సేవ అధ్యక్షులు మెగావత్ నందా నాయక్,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుమారుడునీ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మెగావత్ రమేష్ నాయక్, పాండు నాయక్,మెగవత్ వినోద్,వడిత్య రమేష్,కృష్ణా నాయక్,లచ్చిరాం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ**

**చండూరు,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం)**కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం,సిఐటియు ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని,కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పైరూ. 50 రూపాయలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడమేమని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్,ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజల పైన భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్,పెట్రోల్,డిజిల్ ధరలను తగ్గించేవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య, నరసింహ,గౌసియా బేగం,సిపిఎం నాయకులు బల్లెం స్వామి,ఈరటి వెంకటయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లగంటి లింగస్వామి,అలివేలు, చంద్రమ్మ,రవమ్మ,రమేష్,ఇర్గి యాదయ్య,గండూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నాగారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మత్స్యాద్రి ఆస్పత్రి యాజమాన్యం

**వలిగొండ,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో,వలిగొండ పట్టణ కేంద్రంలోని మత్స్యాద్రి ఆసుపత్రి వారి సౌజన్యముతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం రోజున నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 120 మంది పేషంట్లకు ఉచితంగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్విని,ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయికుమార్, పసుల సుధాకర్,నరసింహ చారి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊషన్నపల్లి పాఠశాలలో పాఠాలు బోధించిన తహసీల్దార్.

- ప్రభుత్వ పాఠశాల సందర్శన.
- పిల్లలకు తాను రాసిన కథల పుస్తకం అందజేత.

**పెద్దపల్లి,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు సందర్శించారు.తాను రాసిన "లిటిల్స్" బాలల (బైలింగ్వల్ తెలుగు, ఇంగ్లీష్) కథల పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు.ఇందులోని కథలను పిల్లల చేత చవించాలని ఆయన సూచించారు.అనంతరం తహసీల్దార్ పాఠశాల పిల్లలకు గణితం బోధించారు. చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన లెక్కలు వేస్తూ పిల్లల నుంచి జవాబులు రాబట్టారు.పిల్లలు చక్కగా స్పందించి,సరైన జవాబులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని జగదేశ్వరరావు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ తహసిల్దార్ జగదీశ్వరరావు రాసిన "లిటిల్స్" బాలల (బైలింగ్వల్ తెలుగు, ఇంగ్లీష్) కథల పుస్తకంలో ఆసక్తిని రేకెత్తించే అద్భుతమైన 24 కథలున్నాయని,అవి పిల్లలు సులభంగా చదవడానికి,అర్థం చేసుకోవడానికి ఎంతగానో దోహద పడుతాయన్నారు. ఇందులోని ప్రతి కథ నీతి,మంచి సందేశంతో కూడి ఉందని,ఇంత మంచి పుస్తకాన్ని రాసి,పిల్లలకు అందజేసిన జగదేశ్వర్రావుకు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,కొంకటి శ్రీవాణి,పిల్లలు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ దొంగలను అరెస్ట్ చేసినట్లు తెలిపిన ఎస్సై రాజశేఖర్

**చివ్వేంల,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** సామాన్యుల దగ్గర నుండి జాతరలో బస్టాండ్లలో పట్టణాలలో వ్యక్తుల నుండి సెల్ ఫోన్ లను దొంగిలిస్తున్న ముగ్గురుని అరెస్టు చేసినట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు.గురువారం చివ్వేంల పోలీస్ స్టేషన్ లో వివరాలను వెల్లడించారు.వట్టి ఖమ్మం పహాడ్ ఫ్లైఓవర్ వద్ద స్థానిక ఎస్సై మహేశ్వర్ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు కార్లు రాగా అందులో ప్రధాన నిందితుడు పసుపులేటి రాజు పరారు అవ్వగా,మిగిలిన ముగ్గురు నిందితులను 2 కార్లు దొరికినట్లు తెలిపారు.గత కొంత కాలంగా జిల్లాలో జరిగిన పెద్ద గట్టు జాతరలో అమాయకుల లక్ష్యంగా వారి వద్ద నుండి సెల్ ఫోన్ లను దొంగలించి ఆ ఫోన్లో ఉండే ఫోన్ పే గూగుల్ పేల ద్వారా లక్షల రూపాయలను డ్రా చేసుకొని జల్సాలకు పాల్పడ్డ ప్రధాన నిందితుడు పసుపులేటి రాజు (పరారీలో ఉన్నాడు),కావడి సామిల్, కొమ్మూరి ఆదినారాయణ , సురేష్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రధాన నేరస్థుడైన పసుపులేటి రాజు కొంతమంది నిందితులను తన వద్ద పనిలో పెట్టుకొని ప్రతినెల నేరస్తులైన కావడి సామిల్ ఒక లక్ష రూపాయలు,కొమ్మూరు ఆదినారాయణ రూ.70 వేలు ,సురేష్ లకు రూ.50 వేలు, చొప్పున జీతం ఇచ్చి ఈ దొంగతనాలను చేయిస్తున్నాడని తెలిపారు. వారిని ఖరీదైన కార్లలో జల్సాలకు తిప్పుతూ ఈ దొంగతనాలను చేయించి సెల్ ఫోన్లలో ఉండే ఫోన్ పే గూగుల్ పే ద్వారా లక్షల రూపాయలను తీసుకుంటున్నట్లు తెలిపారు. దురాజ్ పల్లి జాతర లో ముగ్గురు సెల్ఫోన్లను దొంగలించి బొబ్బ వెంకట్ రెడ్డికి చెందిన ఫోన్ పే ద్వారా 99800 రూపాయలు, కల్లెట్ల పల్లి వీరయ్య ఫోన్ ద్వారా54800,గొల్లపల్లి రమేశ్ 80000 వేల రూపాయలు, సూర్యాపేట బస్టాండ్ ఆవరణలో ఒక ఫోన్ దొంగిలించి అందులో నుండి 114400 లక్షల రూపాయలను డ్రా చేసి అందులో 64400 రూపాయలను ఖర్చు చేసినారని, బస్టాండ్ ఆవరణలోనే మరో వ్యక్తి వద్ద ఫోన్ దొంగిలించి 131381 రూపాయలు డ్రా చేసి 65981 ఖర్చుచేసి నట్లు తెలిపారు. నిందితుల నుంచి 350000 నగదు, మహీంద్రా kuv 100 కారు, Ertiga కారు,6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్సై మహేశ్వర్, ఏఎస్ఐ సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సేంద్రీయ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**వారంలోగా రైతులకు మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు**

**ఖమ్మం,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హోటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని,నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెళుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు,ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని,మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు.వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని,50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, అమెరికా వంటి దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని,హరిత విప్లవం తర్వాత దేశం ఆహార స్వాలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు.ఆరోగ్యంగా కూడా మన దేశం ఎదగాలని, మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, మన జనరేషన్ లో మాత్రం ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు.మార్కెట్ లో రైతులకు మంచి రేటు అందించాలని,రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, రైతు ఒత్తిడితో తన పంట అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వారం రోజులలో మామిడి పండ్ల అమ్మకం కోసం తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు పండ్లు అమ్ముకోవచ్చని అన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రి వర్యులతో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. మధ్యవర్తులను వీలైనంత మేరకు తగ్గిస్తూ అధిక లాభం రైతులకు చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. రైతులకు అర్థమయ్యేలా వ్యవసాయ అధికారులు సూచనలు జారీ చేయాల్సి ఉంటుందని,ప్రతి నెలా జిల్లాలో రైతు సదస్సులు పొలాల్లో పెట్టుకోవాలని,బాగా పంటలు పండిస్తున్న రైతుల దగ్గరకు ఇతర రైతులను తీసుకుని వెళ్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సమావేశానికి సంబంధించి బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.అధికారులు మామిడి సాగు,కోతలు, సస్యరక్షణ,మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,హార్టికల్చర్ జెడి బాబు,ఆపేడ మేనేజర్ నాయుడు,యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్,రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు,గుత్తా వెంకటేశ్వర్లు,జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి.మధుసూదన్,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు,నగేష్, విష్ణు,అపర్ణ,ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజాపూర్ గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్

**రామగిరి,పెద్దపల్లి,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న,రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్,గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోశం ఆధ్వర్యంలో రాజాపూర్ గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాజాపూర్ గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ,అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్,రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్,ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నూరి వెంకటి,గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షుడు మాటేటి సాగర్,నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెల సతీష్,కాశెట్టి తిరుపతి,పాశం కొమరయ్య,మాటేటి రవి,నామని కొమరయ్య,మాజీ వార్డ్ మెంబర్ నిట్టూరి స్వరూప,ఎండి చోటమియ,ఉమ్మనవేన కుమార్,మాటేటి మధుకర్,మాటేటి శంకర్,కన్నూరి లింగయ్య,కన్నూరి పర్వతాలు,సంగె మొండి,ఉగ్గె నవీన్,నూనేటి పోచమల్లు,ఉగ్గె కొమురయ్య,ఉగ్గె రాజబాబు,ఎండి.సమీర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న ట్రైకార్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి:సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్

**ముందస్తు అరెస్టులతో గిరిజన నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వం**

**చివ్వేంల,ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** పెండింగ్ లో ఉన్న 219 కోట్ల గిరిజన ట్రైకర్ బడ్జెట్ను ను వెంటనే విడుదల చేయాలని గురువారం సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీయడానికి,హైదరాబాద్ బయలుదేరుతున్న సేవాలాల్ సేన నాయకులను ముందస్తు అరెస్టు చేయడం నీ తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గిరిజన సంఘాలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపక తప్పదని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన అధికార ప్రతినిధి ధరావత్ శివరాం నాయక్,రమేష్ నాయక్, అఖిల్ నాయక్,రాయుడు నాయక్,నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛాంపులాల్ జాతర..

**చివ్వేంల,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** మండలంలోని పులితండ గ్రామపంచాయతీలోని (గుడితండా) లో జరుగుతున్న చాంపులాల్ జాతరలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వేరువేరుగాపాల్గొని సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి గిరిజన యువతి యువకులు, పెద్ద ఎత్తున హాజరై స్వాగతంపలికారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై మహేశ్వర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ జాతరలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్,తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఎంపీఓ దయాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కుమారి బాబు నాయక్,రౌతు నరసింహ రావు,ఎల్ ఎన్ రావు,అనిల్ నాయక్, గురువేందర్,నాగు నాయక్, బద్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ నాయకులు రవి నాయక్,నర్సిరెడ్డి,గండికోట లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మట్టి తరలింపునకు పకడ్బందీ మార్గదర్శకాలు రూపొందించాలి.

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**పెద్దపల్లి,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** జిల్లాలో ఇతర వాణిజ్య అవసరాలకు మట్టి తరలింపు కోసం పగడ్బందీ మార్గదర్శకాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మట్టి తరలింపు విధివిధానాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరుల నుంచి మట్టి తరలింపుకు పకడ్బందీ విధానం తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాణిజ్య అవసరాలు గమనిస్తూనే పర్యావరణాన్ని సంరక్షించే విధంగా పాలసీ రూపకల్పన ఉండాలని,పోలీస్ అధికారులు,రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు,మైనింగ్ అధికారులు,సమన్వయంతో అందరికీ ఉపయోగపడే విధంగా పాలసీ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్,ఆర్డీవో గంగయ్య,ఉప సంచాలకులు మైనింగ్ శ్రీనివాస్,గోదావరిఖని ఏసిపి రమేష్,కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్,తహసిల్దార్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## శంకర్ పల్లిలో 30 అడుగుల బిజెపి జెండాను ఆవిష్కరించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంకర్ పల్లి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** శంకర్పల్లి మున్సిపల్ కేంద్రంలో గురువారం 30 అడుగుల బీజేపీ జెండాను చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సమక్షంలో రంగారెడ్డి జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రషీద్ ఖాన్, షబ్బీర్, ప్రకాష్ గౌడ్, అనంత చారి, బైర్ కమ్మరి శ్యామ్, రహీంతో పాటు 20 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఎంపీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, మునిసిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మాజి ఎంపిపి నర్సింహ, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, చేవెళ్ల అసెంబ్లీ మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య**

**ఖమ్మం,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 32వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించాల్సిన విషయం అని అన్నారు.ఈ పథకంపై ప్రభుత్వం 13500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దయానియంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలకు శతవిధాల ప్రయత్నిస్తోంది తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదల కండల్లో ఆనందాలు,హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్ దివ్య శంకర్ నాయక్,ఏలూరి రజినీ, బిక్కసాని స్వరూప, ఊరుకొండ చంద్రిక తడితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

- రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రూ.14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం
- 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం,ఏప్రిల్ 10 (ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని ,పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో,మేడిద పల్లిలో 20 లక్షలతో,తెట్టెలపాడులో 20 లక్షలతో,పిండిప్రోలులో 30 లక్షలతో,తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం,అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని,దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా



తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ,సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్,ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్,ఇరిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం పట్ల తల్లులకు అవగాహన సదస్సు

**ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ సూపర్వైజర్ అధికారి రేవంతి**

కొత్తూరు ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):పోషణ అభియన్ లో భాగంగా కొత్తూరు మండలం గూడూరు గ్రామం లో అంగవాడి కేంద్రంలో పరిశుభ్రత మరియు రక్తహీనతపై అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా రేవంతి మాట్లాడుతూ హ్యాండ్ వాష్ మన చుట్టూ ఉండే వ్యక్తిగత పరిశుభ్రత పై నులిపురుగులు ద్వారా రక్తహీనత ఎక్కువగా ఏర్పడుతుంది పరిశుభ్రత పాటించాలి ఓఆర్ఎస్ ప్యాకెట్ ఆరు నెలలకు ఒకసారి రక్తహీనతను నివారించవచ్చు పాలు గుడ్లు బీట్రూట్ క్యారెట్స్ ఖర్జూర పల్లి పట్టీలు నువ్వుల పట్టీలు రాగులు అందరూ తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిని, ఎం సుజాత, ఆశా కార్యకర్త జి కవిత, తల్లులు పిల్లలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## పేదప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

- గొప్పోడు తినే సన్న బియ్యం, పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం
- దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర నిర్ణయం గర్వకారణం
- సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే, కలెక్టర్ సహపంక్తి భోజనం

**పెద్దపల్లి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో తెల్లరేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారురాలు చిట్టవేన లక్ష్మి ఇంట్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో మరియు అడిషనల్ కలెక్టర్ వేణుతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే విజయరమణ రావు సన్నబియ్యం బువ్వ ఎలా ఉందని లబ్దిదారురాలు లక్ష్మిని అడిగారు. అవ్వ సంతోషం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నెరవేర్చిందని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ అనేది గొప్ప వరమని గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారు పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య, ఎంపిడివో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ సర్పంచ్ కారెంగుల రమేశ్, మాజి ఉప సర్పంచ్ అర్కుటి సంతోష్, జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు పెగడ రమేష్, కాంగ్రెస్ నాయకులు ఓడ్నాల రమేష్, ఉప్పు సతీష్ పటేల్, ఉప్పు సాగర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం తీసుకున్న లబ్ధిదారులకు రసీదు ఇవ్వాలి

- నిల్వకు సంబంధించి స్టాకు రిజిస్టర్ నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

**వనపర్తి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** రేషన్ దుకాణాలలో తప్పనిసరిగా సన్న బియ్యం తీసుకున్న లబ్ధిదారులకు రసీదు ఇవ్వాలని రేషన్ బియ్యం నిల్వకు సంబంధించి స్టాకు రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాష్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

**పెద్దపల్లి,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మెకనైస్డూ లాండ్రీ,40 బెడ్స్ వార్డు,ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ మరియు ఎస్.ఎన్.సి.యూ వార్డులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో కలిసి పెద్దపల్లి చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దశల వారీగా అభివృద్ధి చేపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడుతుందని అన్నారు.పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ మరియు ఔట్ పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని కంటి మరియు దంత వైద్య సేవలు ఇప్పుడు మన ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు.అర్థో మరియు టూ డికో అలాగే గర్భిణీ స్త్రీలకు టిఫా లాంటి అధిక ఖర్చులతో కూడిన పరీక్షలను ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచి పేద పేషెంట్లకు సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.డయాలసిస్ తో పాటు చిన్న పిల్లలకు సంబంధించిన పలు రకాల వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడుతున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపినిచ్చారు.



## ఘనంగా ధన్యజీవి మహ్మద్ రజబ్లీ 29వ వర్ధంతి




**ఖమ్మం, ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తుది శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహ్మద్ రజబ్లి ధన్యజీవి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మాజీ శాసన సభ్యులు, సిపిఐ నాయకులు మహ్మద్ రజన్అలీ 29వ వర్ధంతి సందర్భంగా గురువారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రజబ్అలీ అలుపెరుగని పోరాటాలు సాగించారన్నారు. ఆరుసార్లు ఎంఎల్ఎగా గెలుపొంది ప్రజల పక్షాన గొంతుకగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజన్అలీ నాయకత్వం వహించారన్నారు. చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి రజబ్అలీ చేసిన కృషి మరువలేనిదన్నారు. గిరిజనుల పక్షపాతిగా నిలిచిన ఆయనను లంబాడోళ్ల రాందాస్ గా పిలుచుకుంటారన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడున్నర సంవత్సరాలు జైలు జీవితాన్ని రజన్అలీ గడిపారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రా బాబు, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివారెడ్డి, సైదా, ఎస్ కె చానా, బోడా వీరన్న, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు భూకంపం హెచ్చరిక.

- రామగుండం పారిశ్రామిక ప్రాంతం పై ప్రభావం చూపే అవకాశం.
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు.

**పెద్దపల్లి,ఏప్రిల్10(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లాకు భూకంప హెచ్చరిక వచ్చింది.ఈనెల 10 నుంచి 17 మధ్య ఈ భూకంపం వచ్చే అవకాశం ఉన్నట్లు ఎపిక్ ఎర్త్ క్వీక్ రీసెర్చ్ ఎనాలసిస్ సెంటర్ తెలిపింది.దీని ప్రభావం పెద్దపల్లి జిల్లా రామగుండం పై ఉండే అవకాశం ఉన్నట్లు గుర్తించింది.రామగుండం లో భూకంపం సంభవించే అవకాశం ఉన్నట్లుగా ఆ సంస్థ తన ట్విట్టర్ లో పేర్కొంది. దీంతో పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.కొద్దిరోజుల క్రితం బ్యాంకాక్,మయన్మార్ లలో సంభవించిన భూకంపం దాటికి భారీగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించిన విషయం వితమే.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం కు భూకంప హెచ్చరిక జారి కావడం పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంది.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్వల్ప భూకంపం జరిగిన దాని తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉంది.రామగుండం పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా సింగరేణి భూగర్భ,ఓపెన్ కాస్ట్ గనులు విస్తరించి ఉండటంతో ప్రమాద తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉంటుంది.భూకంప తీవ్రతపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




## కొత్తకోటలో రూ,8 లక్షల ఖరీదైన ఆరు తులాల బంగారం బిస్కెట్ చోరీ

- చేదించి దొంగలను పట్టుకున్న పోలీసులు
- బీహార్ కు చెందిన దొంగలు చోరీ లో ఏడు మంది

**వనపర్తి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** కొత్తకోటలో ఒక బంగారం షాపులో ఎనిమిది లక్షల ఖరీదైన ఆరు తులాల బంగారాన్ని బీహార్ కు చెందిన దొంగలు దోసుకెళ్లారు. ఈనెల 3న ఈ దొంగతనం చోటు చేసుకుంది. పోలీసులు ఛేదించి దొంగలను పట్టుకొని ఆరు తులాల బిస్కెట్ బంగారాన్ని రికవరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ చోరీచేదనలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశానుసారం నెల మూడున కొత్తకోట లోని శివ హనుమాన్ జ్యువెలరీ షాప్ లో షాపు యజమాని నారాయణదాస్ షాప్ లో తన గుమస్తా అయిన మచ్చేందర్ కు షాపు చూసుకోమని మహబూబ్నగర్ వెళ్ళిపోయారు. అయితే బీహార్ కు చెందిన ఏడుగురు దొంగలు ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు, ఇద్దరు బాలికలు షాపులోకి వెళ్లి బంగారం కొనుక్కుంటున్నట్లు నటిస్తూ బాలికల చేత ఆరు తులాల బంగారు బిస్కెట్ను తస్కరింపజేశారు. బేరం కుదరలేదని షాపు నుండి ఉడాయించారు. వారు వెళ్లిన తర్వాత షాపు గుమస్తా బంగారం 8 లక్షల ఖరీదైన ఆరు తులాల బిస్కెట్లు కనిపించడం లేదని యజమానికి ఫిర్యాదు చేశాడు దీంతో షాపులోని సిసి టీవి పరిశీలించగా స్పష్టంగా బంగారం దొంగిలించినట్లు తేలింది షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిని సవాలుగా తీసుకున్న పోలీసులు ఒక బృందంగా ఏర్పడి మహారాష్ట్ర కు వెళ్లి అన్ని పోలీస్ స్టేషన్లో సీసీటీవీ ఫుటేజ్ ని పంపించగా దొంగలు దొరికారు. చోరీ చేసిన దొంగలలో నందకిషోర్ పవర్, రోహిత్ మచ్చింద్ర, ఆకాష్ అంకుష్ పడుల్కర్, సోనాలి, నిర్మల భాయ్ తోపాటు 13 సంవత్సరాలు ఒక బాలిక, 12 సంవత్సరాల మరో బాలిక లు ఉన్నారు. ఈ చోరీ చేతనలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐ రాంబాబు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చోరీ చేదనలో విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించారు.



# అతని ప్రసిద్ధ వాక్యమిది

"విద్య లేక అభివృద్ధి లేదు, అభివృద్ధి లేక స్వాతంత్ర్యం లేదు, స్వాతంత్ర్యం లేక స్వాభిమానం లేదు."

**సవిత్రిబాయి పూలే సమానతలో సారధి**

1840లో సవిత్రిబాయి పూలేను వివాహమాడిన జ్యోతిరావు, ఆమెను స్వయంగా చదివించారు. ఆమెను భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. ఇద్దరూ కలిసి 1848లో పుణేలో తొలిబాలికా పాఠశాల స్థాపించి, "విద్య అందరికీ" అనే నినాదాన్ని కార్యరూపం దించారు. ఇది కేవలం విద్యా కేంద్రం కాదు అది సామాజిక మార్పు కేంద్రం.

**సత్యశోధక సమాజ్ అణగారిన వర్గాల అవగాహన**

1873లో సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించారు. ఇది:

*** కులవ్యవస్థను వ్యతిరేకించింది**
*** బ్రాహ్మణాధిపత్యాన్ని ప్రశ్నించింది**
*** శుద్ర, అతిశుద్ర వర్గాలకు స్వీయగౌరవాన్ని నూరిపోసింది**
*** వివాహ, పూజా విధులలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని తొలగించే ప్రయత్నం చేసింది.**

**పూలే స్పష్టంగా చెప్పారు**

"వివక్షత మనిషిని మానవత్వం నుండి దూరం చేస్తుంది. ఒకరి మానవత్వాన్ని చిన్నగా చూసే సమాజం, దానికే శాపంగా మారుతుంది."

**-సాహిత్య రచన మౌనం కాదు, ఉద్యమం**

పూలే రచనలు పాఠ్య పుస్తకాలుగా కాకపోయినా, ఆలోచన పాఠాలుగా నిలిచాయి:

• గులాంగిరి (1861): దాస్య వ్యవస్థపై తీవ్ర విమర్శ.
* శుద్ర పూరణ: శుద్రుల చరిత్రను ప్రతిపాదిస్తూ, బ్రాహ్మణాధికార భావనల్ని తిప్పికొట్టిన రచన.
• సర్వజనిక సత్య ధర్మ పుస్తక సమానత్వ ధర్మానికి మార్గదర్శక గ్రంథం.

**-ఆఖరి రోజులు మరియు వారసత్వం**

జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న తుది శ్వాస విడిచారు. కానీ ఆయన ఆశయాలు నేడు కూడా ప్రాముఖ్యాన్ని పొందుతున్నాయి. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనే ఆకాంక్షతో ఉన్న ప్రతి ఒక్కరూ పూలే వారసులు అని చెప్పవచ్చు. మరియు ఆయన జయంతి రోజును దేశవ్యాప్తంగా సమాజ హక్కుల దినోత్సవంగా పాటిస్తున్నారు. ఆధునిక సమాజానికి సందేశం జ్యోతిరావు పూలే జీవితం మనకు తెలియజేస్తున్నది ఒక వ్యక్తి, తన ఆలోచనల ద్వారా సమాజాన్ని



ఎలా మార్చగలడో. సమానత్వం కోసం ఉద్యమించాలంటే దేనిపైనా ప్రశ్నించగల ధైర్యం ఉండాలి. అదే ధైర్యాన్ని, అదే దృష్టిని ఆయన చూపించారు.

**ముగింపు**

11-4-2025 నాడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి జీవితం అనేది ఒక సామాజిక వేదికపై వెలిగిన దీపం వంటిది అది కేవలం కాంతి కాదు, మార్గదర్శకత్వం. ఆయన చూపిన దారిలో నడవటం, ఆయన కలల్ని సాకారం చేయటం మన బాధ్యత.

**డాక్టర్ డి. భీంరాజ్**
**అసిస్టెంట్ రిజిస్ట్రార్**
**మహాత్మా జ్యోతి రావు పూలే**
**జాతీయ అవార్డు గ్రహీత 2019**



## గుత్తేదారుల కోసం 1800కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు అక్రమ నీళ్ళ తరలింపు

- **గుత్తేదారుల కోసమే గొల్లపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన**
- **కల్వకుర్తి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో కరువు పారద్రోలినాము.**
- **ఉమ్మడి జిల్లా ప్రయోజనాలు కాపాడలేని మంత్రి జిల్లా శాసన సభ్యులు బాధ్యత వహించాలి.**
- **ఏదుల మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం)** కాంగ్రెస్ పార్టీ గుత్తేదారుల లబ్ధి కోసం రూ 1800 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు అక్రమంగా నీళ్లను తరలించే కుట్ర జరుగుతుందని, జిల్లా ప్రజల ప్రయోజనాలు కాపాడలేని ఉమ్మడి జిల్లా మంత్రి, వనపర్తి శాసనసభ్యులు బాధ్యత వహించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఏదులలో రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పాలనలో కల్వకుర్తి, పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారదోలామని ఆయన తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి ప్రజలు తమ ఇంటి పండుగగా బావించి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశానికి మహిళలు తరలి వచ్చి నిరంజన్ రెడ్డికి హారతి పలికారు. ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, దొడ్ల.రాములు, మాజీ సర్పంచులు ఇందిర, లాసింగ్, నరసింహ రెడ్డి, రమేష్ నాయకులు శివ లక్ష్మణ్, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, హుసేన్, బుచ్చి రెడ్డి, సుల్తాన్, హనుమంతు యాదవ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సునీల్, కృపాకర్ రెడ్డి, బంకల స్వామి, ఉషణ్ణ యాదవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్...!

**వికారాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్లో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో గల ఫైబర్ సర్వర్ రూమ్లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తుంది. సర్వర్ రూమ్ లోని ఇన్వర్టర్ పై కరెంటు ఓవర్ లోడ్ పడడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదం కారణంగా ఫైల్స్, కంప్యూటర్స్ ఏమైనా డ్యామేజ్ అయ్యాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన కార్యాలయంలోని పనికిరాని ఫర్నిచర్ వస్తువులు, పేపర్లు ఇతర సామాగ్రిని గ్రౌండ్ ఫ్లోర్ లోని మెట్ల కింద ఇష్టం వచ్చినట్లు స్టోర్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వస్తువులపై అనుకోకుండా ఏదైనా అగ్నిపుట్టించే పదార్థాలు పడినా, మరోసారి కరెంట్ షార్ట్ సర్క్యూట్స్ జరిగిన ఊహించని ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పనికిరాని వస్తువులు ఏమీ ఉన్న వెంటనే తీసివేసేలా జాగ్రత్తలు తీసుకుంటే మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.



## మాదకద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా కాపాడాలి

- **గ్రామాలలో పూర్తిస్థాయినిగా పెంచాలి**
- **సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం**
- **ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి**
- **జిల్లా ఎస్పీరావుల గిరిధర్**

**నపర్తి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలను యువత అలవాటు పడకుండా నిగా ఉంచి కాపాడాలని, అందుకోసం గ్రామాలపై పూర్తి నిఘా పెంచాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసులను ఉద్దేశించి అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో మోసపోకుండా చూడాలని ఆదేశించారు. ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. రెండు రోజుల పాటు రాష్ట్ర డీజీపి డా " జితేందర్ రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో, జిల్లా ఎస్పీలతో నేరాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులకు వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్ర స్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాలని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘాతో పాటు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మరియు నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, కోరారు. బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని, బెట్టింగ్ లు అడిన, ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఇంచార్జ్ అదనపు ఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై, ట్రైనీ ఎస్సై లు, పాల్గొన్నారు.




## ధరలు తగ్గించాలని డిమాండ్

**దమ్మపేట ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** ప్రధాని మోది చమురు ధరలు, గ్యాస్ ధరలు పెంచి ప్రజలని మోసం చేస్తున్నారని సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులైన అమర్లపూడి రాము తీవ్ర విమర్శలు గుప్పారు గురువారం దమ్మపేట మండల కేంద్రం లో పెరిగినటువంటి చమురు, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోది బొమ్మని దగ్ధం చేశారు దమ్మపేట మండలంలో పలు గ్రామాల్లో సైతం నిరసనలు చేపట్టారు.



## శివాయిపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**ఆర్డీఓ రమాదేవి....**

**మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దఅని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. మెదక్ మండలం లో శివాయిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ.. యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యంను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర 2320,2300 రూపాయలకు అమ్ముకొని రైతులు లాభ పడేలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, ఐకేపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల తహశీల్దార్, పిఏసిఎస్ చైర్మెన్ హనుమంత్ రెడ్డి , సిఈఓ సాయి, ఏఈఓ భార్గవి, రైతులు పాల్గొన్నారు...



## మేత కోసం కరెంటు తీగలపైకి ఎక్కిన తెల్ల మేక.. వైరలైన వీడియో



**హైదరాబాద్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):** ఒక మేక రెండు కరెంటు పోల్స్ మధ్య వేలాడే వైర్ల పైకి ఎక్కి.. దానిపై ఉన్న మేతను తాపీగా మేస్తున్నది. దీనికి సంబంధించిన ఒక వీడియో.. ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నది. సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్న ఆ వీడియోను చూసినవారు.. మేక అంత పైకి.. అందులోనూ వైర్ల పైకి ఎలా ఎక్కింది? వైర్లపై ఎలా నిలబడగలిగింది? అంటూ 'హా'శ్చర్యపోతున్నారు! ఆ తెల్ల మేక వైర్‌పై నాలుగు కాళ్లు నిలిపి.. తాపీగా ఆ తీగ మీద వేలాడుతున్న ఆకులను తాపీగా తింటూ ఉంటుంది. ఆ దృశ్యాన్ని జూమ్ చేసి మరీ చూపారు. ఎలాంటి భయం లేకుండా, బ్యాలెన్స్ మెయింటెన్ చేసుకుంటున్న మేక సాహసాన్ని చూసి కొందరు విస్తుపోయారు. వీడియో ప్రారంభంలో కరెంటు స్తంభాలు, కరెంటు తీగలను చూడొచ్చు.. జూమ్ చేసే సరికి.. సుమారు ఆరు మీటర్ల ఎత్తులోని ఆ తీగలపై ఒక తెల్లని మేక నిలబడి ఆకులు తింటూ కనిపిస్తుంది. దీనిని ఎక్కడ చిత్రీకరించిదీ తెలియలేదు. సాధారణంగా మేత కోసం మేకలు గుట్టలు, కొండలు సైతం ఎక్కేస్తూ ఉంటాయి. అయితే.. కరెంటు తీగలపైకి ఎక్కినట్టు కనిపించడం సహజంగానే చూపరులను ఆకర్షించింది. కానీ.. చివరకు అదొక కృత్రిమ మేధతో సృష్టించిన వీడియో అని తెలుసుకుని తెగ నవ్వేసుకుంటున్నారు. మేకల వంటివి తీగలపై ఎక్కడం అనేది అద్భుతమే. కానీ.. అంత అద్భుతం జరుగుతున్నా.. కింద వచ్చిపోయే ప్రజలు.. ఏమీ జరుగనట్టు ఉన్నారంటేనే అది కల్పితమని అర్థమయిపోతున్నది. తీగలపై ఉన్న ఆకులను మేక టచ్ చేయడం కూడా కనిపించలేదు. వాస్తవానికి తీగలపై పడిన ఆకులను వీడియో తీస్తే.. దానిని ఉపయోగించుకుని ఒక ఔత్సాహికుడు దానికి మేకను జోడించాడన్నమాట. కొందరు నెటిజన్లు ఆ ట్రిక్‌ను కనిపెట్టేసి.. ఇది ఏఐ వీడియో అని తేల్చేశారు.

## గూగుల్ మ్యాప్స్ పెట్టుకుని.. రైల్వే ట్రాక్‌పైకి! కట్ చేస్తే...ఎదురుగా గూడ్స్ రైలు!!

**బీహార్ ఏప్రిల్ 10(ప్రజాక్షేత్రం):**

సాంకేతికతను వాడుకోవాలే కానీ.. మరీ గుడ్డిగా కాదనేందుకు మరో నిదర్శనంగా నిలుస్తున్నది ఈ ఘటన. జనరల్‌గా తెలియని ఊళ్లకు వెళ్లేటప్పుడు గూగుల్ మ్యాప్స్ సహాయం తీసుకుంటాం. అది రైటంటే రైటు.. లెఫ్టంటే లెఫ్టు స్టీరింగ్ తిప్పుతూ ఉంటాం. ఒక్కోసారి అది అటూ ఇటూ తిప్పి.. ఎటు పోతున్నామో తెలియని పరిస్థితిని కూడా కల్పిస్తూ ఉంటుంది. సేమ్ టు సేమ్ సిట్యుయేషన్ ఒక వ్యక్తికి ఎదురైంది. గోరఖ్‌పూర్‌లో ఒక పార్టీకి అటెండై.. తిరుగు ప్రయాణంలో తాను వెళ్లాల్సిన పూర్తి అడ్రస్ కాకుండా.. గోపాల్‌పూర్ అని టైప్ చేసి.. గూగుల్ మ్యాప్ పెట్టుకున్నాడు. గూగుల్ చెప్పింది కదా.. అని డ్రైవ్ చేసుకుంటూ పోయాడు.. అసలే మందేసి ఉన్నాడు. ఇంకేముంది.. రైల్వే ట్రాక్‌పైకి కారును ఎక్కించేశాడు. భూమిపై నూకలు మిగిలాయి కాబట్టేమో.. ఆ డేంజర్ నుంచి సేఫ్‌గా బయటపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌లోని గోపాల్‌పూర్‌కు చెందిన వ్యక్తి ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఒక పార్టీకి హాజరయ్యాడు. మద్యం ప్రభావంలో ఉండటంతో సొంతూరే అయినా.. గోపాల్‌పూర్‌కు మ్యాప్ పెట్టుకున్నాడు. అలా డ్రైవ్ చేసుకుంటూ ఉత్తరప్రదేశ్‌లోని లక్నో రిజియన్‌లోని దోమిన్‌గఢ్ వద్ద కారును రైలు పట్టాలపైకి ఎక్కించేశాడు. పట్టాలపక్కనే ఉన్న గ్రావెల్‌లో కారు ఇరుక్కుపోయింది. అసలే రాత్రిపూట. కొద్ది సేపటికే ఆ ట్రాక్‌పై ఒక గూడ్స్ వచ్చింది. అదృష్టవశాత్తూ ట్రాక్‌పై కారు ఉన్న విషయాన్ని గమనించిన లోకోపైలట్.. వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్స్ అప్లయి చేశాడు. రైలు ఆ కారుకు సుమారు 5 మీటర్ల దూరంలో వచ్చి ఆగింది. దీంతో సదరు డ్రైవరు బాబు ప్రాణాలతో బయటపడ్డాడు. కారును డ్రైవ్ చేస్తున్న వ్యక్తిని ఆదర్శ్‌రాయ్‌గా గుర్తించారు. అతడిని గోపాల్‌గంజ్ జిల్లా గోపాల్‌పూర్. తాను గోరఖ్‌పూర్‌లో ఒక పార్టీకి హాజరై రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత కారులో బయల్దేరానని, పూర్తి అడ్రస్ బదులు గోపాల్‌పూర్ అని మాత్రమే గూగుల్ మ్యాప్‌లో టైప్ చేశానని పోలీసులకు తెలిపాడు. జీపీఎస్ డైరెక్షన్‌లో కారు నడపడంతో అది దోమిన్‌గఢ్ రైలు ట్రాకులపైకి తీసుకుపోయిందని పేర్కొన్నాడు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు.. కారును పట్టాలపై నుంచి పక్కకు తప్పించి.. రైలు వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు. ఈ మొత్తం తతంగం పూర్తయ్యేందుకు దాదాపు 57 నిమిషాలు పట్టింది. మరో అదృష్టం ఏమిటంటే.. ఆ సమయంలో ఆ ట్రాక్‌పై మరే రైలూ రాలేదు. వచ్చి ఉంటే ఎంత ఘోరం సంభవించేదో! ఆదర్శ్‌రాయ్ మితిమీరి మద్యం తాగి ఉన్నాడని ఆర్‌పీఎఫ్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. అక్కడికక్కడే ఆయనను అరెస్టు చేసి కటకటాల వెనక్కు పంపారు. కారును సీజ్ చేశారు. ఈ కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# షారుఖ్ తర్వాత నేనే గ్రేట్..!!

బాలీవుడ్ హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలాకు పాన్ ఇండియా మార్కెట్లో మంచి క్రేజ్ ఉంది. సినిమాల్లో హీరోయిన్ గా కంటే కూడా ఐటెం సాంగ్స్ తోనే బాగా ఫేమస్ అయింది. మొన్న బాలయ్య "డాకు మహారాజ్" సినిమాలో ఐటెం సాంగ్ చేసి మంచి గుర్తింపు పొందింది. అయితే తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర కామెంట్లు చేసింది. 'నేను ఎప్పుడూ నా పని గురించే ఆలోచిస్తుంటాను. నేను చేసే సినిమాలకు మంచి ప్రమోషన్లు చేయడం కోసం ఏమైనా చేస్తాను. ఈ విషయంలో మీరు అందరూ నన్ను పొగడాలి. ఎందుకంటే ఇండస్ట్రీలో షారుఖ్ ఖాన్ తర్వాత సినిమాల ప్రమోషన్లు చేసేది నేనే. ఆ విషయంలో అందరూ నన్ను గుర్తించాలి' అంటూ సెల్ఫ్ గోల్ చేసుకుంది.

'నేను సినిమాల కోసం చాలా ప్రమోషన్ ఈవెంట్లు చేస్తాను. నేను గతంలో చేసిన సినిమాలను చూస్తే మీకే తెలుస్తోంది. హాలీవుడ్ సినిమాలకు ఇండియాలో నన్ను ప్రమోషన్ చేయమని అడుగుతున్నారు. కానీ నేను చేయనని చెప్పాను. నేను చేస్తున్న సినిమాలకు ప్రమోషన్లు చేయడంలో బిజీగా ఉంటాను. నేను చేసే సినిమాల పట్ల బాధ్యతతో ఉంటాను' అంటూ చెప్పకొచ్చింది. ఆమె ఇలా సెల్ఫ్ డబ్బా కొట్టుకోవడంపై నెటిజన్లు ఏకి పారేస్తున్నారు. ఈ మాత్రం దానికి ఏదో గొప్ప చెప్పకోవడం ఏంటి అంటున్నారు.

# అకీరా కొత్త లుక్ చూశారా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొడుకు అకీరా నందన్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఈ ఈ కుర్రాడు తన లుక్స్ తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాడు. అలాగే తన సినీ ఎంట్రీ కోసం మెగా అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అకీరా నందన్ ప్రస్తుతం అమెరికాలో యాక్టింగ్, మ్యూజిక్ కోర్సులు నేర్చుకుంటున్నాడు. ఇటీవలే అకీరా నందన్ పుట్టినరోజు (ఏప్రిల్ 8) సందర్భంగా రేణు దేశాయ్ ఒక ఫోటోను షేర్ చేసింది. ఈ ఫోటో చూస్తుంటే అకీరా నందన్ అచ్చం పవన్ కళ్యాణ్ లాగా కనిపిస్తున్నాడు. ఈ ఫోటోలో అకిరా మీసాలు చూస్తూనే పవన్ గత సినిమాల్లో లుక్స్ లాగా ఉన్నాయి. ప్రస్తుతం అకీరా నందన్ 21 ఏళ్ల వయసు.. అయితే ఫ్యాన్స్ అకీరా హీరోగా ఎంట్రీ ఇస్తే బాక్సాఫీస్ షేక్ అవుతుంది అంటున్నారు. ఇప్పటికే అకీరా ఎంట్రీపై రేణు దేశాయ్ క్లారిటీ ఇచ్చింది. అకీరా "ఓజీ" సినిమాలో నటించడం లేదని, అవన్నీ ఫేక్ న్యూస్ అని స్పష్టం చేసింది. అకిరా తనంతట తానుగా సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని చెబితే.. ఆ విషయాన్ని నా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందరికీ నేనే చెబుతాను అని రేణు దేశాయ్ అన్నారు.

# ఎస్ఎస్ఎంబీ29 కూ రాజమౌళి సెంటిమెంట్ రిపీట్..!




సూపర్ స్టార్ మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో "ఎస్ఎస్ఎంబీ29" అనే సినిమాలో నటిస్తున్నాడు. కీరవాణి సంగీతం అధిస్తున ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ నటిస్తున్నారు. ఇటీవలే ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో సెకండ్ షెడ్యూల్ ను పూర్తి చేసారు. తాజాగా ఈ సినిమా గురించి ఒక అదిరిపోయే అప్డేట్ వచ్చింది.

ఈ సినిమా రిలీజ్ డేట్ ను రాజమౌళి ఫిక్స్ చేసారు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది. ఈ సినిమాని 2027లో మార్చి 25న విడుదల చేయాలనీ ప్లాన్ చేస్తున్నారు అని సమాచారం. అయితే 2022లో అదే తేదీన విడుదలైన "ఆర్ఆర్ఆర్" సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఆ డేట్ రాజమౌళి కి సెంటిమెంట్ కావడంతో మహేష్ సినిమాను కూడా అదే రోజు రిలీజ్ చేయాలనీ రాజమౌళి చూస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాని దాదాపు 1500 కోట్లు బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.



రష్మిక మందన్నా ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఈ భామ హీరోయినిగా చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ భారీ కలెక్షన్స్ రాబెడుతున్నాయి. వరుస విజయాలు తర్వాత.. సల్మాన్ ఖాన్ తో నటించిన "సికందర్" సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే 'పుష్ప', 'యానిమల్', 'ఛవా' లాగా "సికందర్" సినిమా కూడా సూపర్ హిట్ అవుతుందనే ఆశ అడియాసలైంది. సల్మాన్ ఖాన్, రష్మిక మందన్న జంటగా నటించిన "సికందర్" సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోరంగా పరాజయం పాలైంది.

ఈ క్రమంలో రష్మిక కెరీర్ కు పెద్ద దెబ్బ తగిలింది. ఈ సినిమా ఫ్లాప్ కావడంతో రష్మికకు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ షాక్ ఇచ్చాడు. 'యానిమల్' సినిమా తరువాత డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ తో "స్పిరిట్" అనే సినిమా తీస్తున్నాడు. ఈ సినిమాలో సందీప్ రష్మిక మందన్నను హీరోయిన్‌గా ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. ఇప్పుడు "సికందర్" సినిమా ఫ్లాప్ తర్వాత చిత్ర బృందం ప్రభాస్ సినిమా నుండి రష్మికను తొలగించి ఇతర హీరోయిన్ల కోసం వెతుకుతున్నట్లు సమాచారం. రష్మిక ప్రభాస్ తో చేయబోయే సినిమాపై చాలా ఆశలు పెట్టుకుంది. అయితే ఇప్పుడు ఆ ఆశలు అన్ని అడియాశలు అయిపోయాయి.

## ఒక్క ఫ్లాప్‌తో రష్మిక సీన్ రివర్స్..!!

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070.
PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459,
EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330